



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

సోమవారం 5 మే 2025 పేజీలు 9


# ప్రకృతి కోపానికి ప్రభుత్వపై ఎమ్మెల్యేపై నిందలు వేస్తే ఎలా...?

**రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే04)పకృతి విపత్తుల సంభవించి అకాల వర్షాలు పడితే ప్రభుత్వం ఎమ్మెల్యే పై నిందలు మోపడం బి ఆర్ఎస్ నాయకులకు తగదని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హెచ్చరిం చారు. ఆదివారం ఆమనగల్ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి పోయింది. మిగతా 2లో

# జిల్లాలో ప్రశాంతంగా నీట్ పరీక్ష...

**పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 04): వికారాబాద్ జిల్లాలో నీట్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.జడ్పీ బాలికలు, బాలుర ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాల కళాశాల, సంఘం లక్ష్మీబాయి గురుకుల, కొత్తగడిలోని గురుకుల పాఠశాల, కళాశాలల్లో జరుగుతున్న నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తో కలిసి పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. 5 పరీక్షా కేంద్రాల్లో 1193 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావలసి ఉండగా 39 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజర్ అయ్యారు.1154 మంది పరీక్షలకు హాజరు అయ్యారు.

# పట్టించుకునేవారు లేక మెడికల్ షాపుల దందా ఇష్టారాజ్యమైంది..!





- డాక్టర్లలా సలహాలు ఇస్తున్న మెడికల్ షాప్ నిర్వాహకులు
- సామాన్యులే టార్గెట్ గా దందా – కరువైన అధికారుల పర్యవేక్షణ
- క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సామాన్యుని ప్రాణాలు కాపాడాలంటున్న ప్రజలు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 04): రంగారెడ్డి జిల్లా ఉమ్మడి కొత్తూరు మండలలో మెడికల్ షాపులపై నియంత్రణ కరువైంది. పేదల అవసరం ఆసరా చేసుకుని మెడికల్ షాపుల యజమానులు డాక్టర్లలా సలహాలు ఇస్తూ అడ్డగోలుగా మందులు విక్రయిస్తున్నారు. అంతే కాకుండా యథేచ్ఛగా నకిలీ మందుల దందా సాగుతోందనే ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఉమ్మడి కొత్తూరు, నందిగామ మండలాల్లో సుమారు 50 పైగా మెడికల్ షాపులు ఉండగా వీటిలో చాలా వరకు ఫార్మాసిస్టులు లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. మిగతా 2లో

తాండూరు మతశిశువు అస్పత్రి వైద్యుల

# నిర్లక్ష్యం, అలసత్వం, తీరు మారదా...!

- వైద్యుల నిర్లక్ష్యంతో గాలిలో కలిసిపోతున్న నిండు ప్రాణాలు
- వైద్యుల పై దుమ్మెత్తిపోస్తున్న బాధిత కుటుంబాలు




తాండూరు ,మేజర్ న్యూస్ (మే 04) :వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న ప్రభుత్వ మతశిశు ఆరోగ్య కేంద్రంలో పనిచేసే కొందరి వైద్యులపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. వైద్యుల నిర్లక్ష్యం, అలసత్వం తో గర్భిణీ ల నిండు ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయి. అని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అస్పత్రి లో ఎన్నో సంఘటన లు జరుగుతున్న వైద్యులు మేల్కొనడం లేదు అని పలువురు బాధిత కుటుంబాలు శాపానర్తలు పెడుతూ దుమ్మెత్తి పోస్తున్నారు. మిగతా 2లో




# పట్టించుకునేవారు లేక మెడికల్ షాపుల దందా ఇష్టారాజ్యమైంది..!

**మొదటిపేజీ తరువాయి...** రోగి మెడికల్ షాపులకు వెళ్లి జబ్బు పేరు చెబితే ఇంటర్మీడియట్ కూడా చదవని వారు మందులు ఇస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. కనీసం డాక్టర్ ప్రిస్క్రిప్షన్ కూడా అవసరం లేదు. ఏ మందులు ఎన్ని రోజులు వాడాలో మెడికల్ షాపుల నిర్వహకులే చెబుతారు. ఈ విధంగా ఉమ్మడి మండలాల్లో మెడికల్ షాపుల నిర్వాహకులు అడ్డగోలుగా తమ వ్యాపారం చేస్తున్నారు. దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో దీపంలా మారాయి. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

అధిక లాభాలు ఇచ్చే నాసిరకం మందులే విక్రయిస్తున్నారనే ఆరోపణలు

ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కేవలం ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల దందాను కొనసాగిస్తున్నారు. ఇందుకోసం మెడికల్ లో అత్యధికంగా లాభాలు ఇచ్చే నాణ్యతలేని మందులను రోగులకు తెచ్చి అంటగడుతూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. వైద్యులు యాంటీబయాటిక్ సూచించినప్పుడు ఎందుకోసం రాశారో సదరు ప్రిస్క్రిప్షన్ లో రాయాల్సిందేన్నని గతంలో కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాని ప్రకారమే మెడికల్ షాపుల నిర్వాహకులు మందులు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎక్కడా పాటించడం లేదు. షాపులో ఏది అందుబాటులో ఉంటే అది.. దీనిపై ఎక్కువ లాభం ఉంటే ఆ మందుగానే రోగులకు ప్రతిపాదిస్తున్నారు. అలాగే ఎలాంటి అనుమతులు లేని కొన్ని మందులను సైతం గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారని ఆయా మండలాల ప్రజలు విమర్శిస్తున్నారు.

ఫార్మాసిస్టులు లేకుండానే షాపుల నిర్వహణ..

మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు లేకుండానే మందుల అమ్మకాలు చేస్తున్నారు. అడ్డదారిన అనుమతులు పొందుతూ ఇష్టానుసారంగా మెడికల్ దందాను నిర్వహిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లోనైతే మెడికల్ షాపుల నిర్వాహకులే తమ షాపు పక్కనే ఆర్ఎంపీ డాక్టర్లను పెట్టి మెడికల్ షాపులను కొనసాగిస్తున్నారు. జ్వరం. జలుబు. తలనొప్పి ఇలా ఏదైనా సారి నేరుగా మెడికల్ షాపుకు వెళితే.. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండానే మందులు ఇస్తున్నారు. యాంటీబయాటిక్స్ తో పాటు రెండు మూడు రకాల ట్యాబ్లెట్లు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు.లైసెన్స్ ఒకరిది.. నిర్వహణ మరొకరిది..నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు గల్లీ గల్లీకి పుట్టుకొస్తున్నాయి. మెడికల్ షాప్ బీ ఫార్మసీ పూర్తి చేసిన వారే ఉంటూ మందులు ఇవ్వాలి. కానీ ఉమ్మడి మండలలో చాలా వరకు అద్దెకు సర్టిఫికెట్లు తెచ్చుకొని లైసెన్స్ తీసుకొని మెడికల్ దుకాణాలను నిర్వహిస్తున్నావారే అధికంగా ఉన్నారు. సంబంధిత శాఖ అధికారుల ఆశీస్సులతోనే దందా ఏ టెన్షన్ లేకుండా సాఫీగా సాగుతోందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు చిన్న క్లినిక్ నుంచి నర్సింగ్ హోం వరకు ఎవరికీ వారే మెడికల్ షాపులు ఏర్పాటు చేసుకుని కాస్త అనుభవం ఉన్నవారితో మందులు అమ్మి క్యాష్ చేసుకుంటున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు ఇళ్లలో మెడికల్ షాపులను తలపించేలా అన్ని రకాల మందులను తమ వద్ద ఉంచుకుంటున్నారు. నిజానికి ఆర్ఎంపీల వద్ద ఏ మందులు ఉండకూడదు. వారి వద్దకు వచ్చిన వారికి ప్రథమ చికిత్స మాత్రమే చేయాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ ఇష్టానుసారంగా మందులు.. ఇంజక్షన్లు ఇస్తున్నారు.

ఇంత తతంగం జరుగుతున్న పట్టించుకోని అధికారులు.

మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ అధికారుల నిఘా కొరవడింది. డ్రగ్ ఇన్స్పెక్టర్ ఎప్పుడూ వస్తారో.. ఎప్పుడూ తనిఖీ చేస్తారో తెలియకుండా ఉంది. ఏది ఏమైనా ఔషధ నియంత్రణ అధికారులు స్పందించి అర్హత లేకుండా మెడికల్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు , ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు. పలుమార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా తూతూ మంత్రంగానే తనిఖీలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి సామాన్యుల కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 04): బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మంజూరు చేయించిన బీటీ రోడ్డు పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి పరిశీలించారు. ఆదివారం కందుకూరు పర్యటనలో భాగంగా 2 కోట్ల 24 లక్షల రూపాయలతో తిమ్మాపూర్ నుండి గుమ్మడవెల్లి వరకు వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు జయేందర్, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, వైస్ చైర్మన్ గోపిరెడ్డి విజేందర్‌రెడ్డి, డీసీసీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, దేవిలాల్, సామ ప్రకాష్‌రెడ్డి, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, దేవేందర్,జంగయ్య, నవీన్ కుమార్, ప్రశాంత్ చారి, అఖిల్, ముఖీం, గణేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాండూరు మతశిశువు అస్పత్రి వైద్యుల

## నిర్లక్ష్యం, అలసత్వం, తీరు మారదా...!

**మొదటిపేజీ తరువాయి...** బాద్యులైన డాక్టర్స్ పైన సరైన చర్యలు లేకపోవడంతోనే పరిస్థితి మారడం లేదు అని చెప్పవచ్చు, తాజాగా రెండు రోజుల క్రితం పెద్దేముల్ మండలం పాషాపూర్ గ్రామానికి చెందిన నిండు గర్భిణీ సుమిత్ర బాయి (35)మృతి చెందారు. కడుపు నొప్పి రావడంతో ఆమె అస్పత్రి లో చేరారు. ఆమెకు సరైన వైద్యం అందక ఆమెతో పాటు కడుపులో ఉన్న శిశువు మృతి చెందారు, దింతో బంధువులు కన్నీరు మున్నీరు తో లబోదిబో అనడం తప్ప, వైద్యులపై ఎలాంటి చర్యలు లేవు, ఇలాంటి సంఘటన లు ఇక్కడ తరచుగా జరుగు తున్నాయి అని రాజకీయ నేతల అండ దండలతో డాక్టర్స్ పై చర్యలు ఉండడం లేదు అని పలువురు మండి పడుతున్నారు. నిర్లక్ష్యం తో ఉన్న వైద్యులను వెంటనే తప్పించాలి అని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు

★శుభాకాంక్షలు తెలిపిన కందుకూరు బీజేపీ నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 04):బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ జన్మదిన వేడుకలు నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిల్లా నాయకులు ఎగ్గిడి సత్తయ్య, కొంతం జంగారెడ్డి, సత్యనారాయణరెడ్డి, బండి నర్సింహ, మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, గౌర ప్రభాకర్, మండల నాయకులు కర్నాటి బాబు గౌడ్, సురసాని భూమిరెడ్డి,అచ్చన పాండు, రఘునందన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

**కురుమ సంఘం మండల అధ్యక్షులు బండమీది వెంకటయ్య**



శంకరపల్లి మేజర్ న్యూస్ (మే 4) ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు అని శంకర్పల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. ఆదివారం రోజున కొండకల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్పల గుడిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. బీరప్పల ఆలయ నిర్మాణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. బీరప్పల ఆలయం ఎంతో అద్భుతంగా నిర్మిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు గణేష్, లక్ష్మణ్, మహిపాల్, శ్రీకాంత్ మరియు కొండకల్ కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి కోపానికి ప్రభుత్వపై ఎమ్మెల్యేపై నిందలు వేస్తే ఎలా...?





**మొదటిపేజీ తరువాయి...** వర్షానికి కొట్టుకు పోయిన రైతులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఏ రైతు కూడా అధర్యపడవద్దని చివరి గింజ వరకు పరిధాన్యాన్ని కొనుగోలు చేస్తామని ముఖ్యంగా ప్రభుత్వం నిర్ణయించిన నిబంధన ప్రకారం తేమశాతం ఉన్న రైతుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు రైతులకు కావాల్సిన పడాలు సంచులు వెంటనే అందివ్వాలని మార్కెట్ యార్డు సింగల్ విండో అధికారులను ఆదేశించారు రైతుల ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు మార్కెట్ యార్డులో సరైన వసతులు లేని కారణంగా అకాల వర్షానికి రైతుల ధాన్యం తడిసి ముద్దయిందన్నారు ఎక్కడపడితే అక్కడ చెట్లు పెంచడం మూలాన మార్కెట్లో స్థలం లేని కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే అడ్డంగా ఉన్న చెట్లను సంబంధిత అధికారుల అనుమతితో తొలగించాలని మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించారు. రైతుల వద్ద కొన్న ధాన్యాన్ని వెంటనే లారీల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని నిల్వ చేసుకుంటే అకాల వర్షానికి తడిసిపోతాయని ఆయన తెలిపారు. అదేవిధంగా వివిధ మండలాలలో సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు పిఎసిఎస్ చైర్మన్ లకు సూచించినట్లు ఆయన చెప్పారు. రంగారెడ్డి జిల్లాకలెక్టర్ అదనపు కలెక్టర్ తో తాను మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానన్నారు. అకాల వర్షం కారణంగా ధాన్యం తడిసిపోతే ప్రభుత్వాన్ని భదునాము చేయడం సబబు కాదని ఆయన సూచించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గీత, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ కేశవరెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆలోచనలను

# గ్రామగ్రామాన విస్తరించాలి

**◆కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సమావేశం స్థానిక సమస్యలపై తీర్మానాలు**



**కీసర,మేజర్ న్యూస్,(మే 04)**

మండలంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ ఆలోచన విధానాలను ప్రచారం చేయాలని, గ్రామీణ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియను పటిష్ఠం చేయాలని కీసర అంబేద్కర్ సంఘం నేతలు నిర్ణయించారు. మండల అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కీసర గ్రామంలోని దాయర మల్లన్న గుడి వద్ద మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ముఖ్య తీర్మానాలు తీసుకున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు. అలాగే కీసరగుట్టలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ టూరిజం భవనం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయింపుపై అందరి సహకారంతో పై అధికారులకు విజ్ఞప్తి చేయాలని తీర్మానించారు.

*ప్రాంతీయ సమస్యలపై చర్చ:*

కీసర ప్రధాన చౌరస్తాలో హైమాస్ లైట్లు పనిచేయకపోవడం వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పలు గ్రామాల్లో వీధిలైట్లు వెలగకపోవడంపై ప్రజలు పడుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిశ్చయించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి కట్ట శంకరయ్య, బత్తుల ఆంజనేయులు, మాజీ ఎంపిటీసీ దాగిళ్లపురం ఆంజనేయులు, కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర సాయిలు, ప్రధాన కార్యదర్శి బాల్ రాజు, మండల మాజీ ఉపాధ్యక్షులు బంటు శ్రీనివాస్, సీనియర్ నాయకులు శీలం మల్లేష్, కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ శీలం శ్రీనివాస్, రాగుల రమేష్ ముదిరాజ్, తుడుం ఆగమయ్య, గోశా బాలస్వామి, పందుగ రాజలింగం ముదిరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండలంలో రెవెన్యూ సదస్సులు

**నేటి నుంచి ఈ నెల 13 వరకు గ్రామాల వారీగా నిర్వహణ**

**కీసర మేజర్ న్యూస్ (మే 4):**



*ప్రజలు భూ సమస్యలను పరిష్కరించుకోవాలి: తహశీల్దార్ అశోక్ కుమార్*

భూభారతి (రికార్డు) చట్టం-2025ను పైలట్ ప్రాజెక్ట్‌గా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కీసర మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి, ప్రతి రెవెన్యూ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కీసర మండల తహశీల్దార్ అశోక్ కుమార్ తెలిపారు. నేటి నుంచి ఈ నెల 13వ తేదీ వరకు గ్రామాల వారీగా ఈ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్జీదారుల నుండి భూసంబంధిత దరఖాస్తులు స్వీకరించి, అదే రోజున పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా అధికారులు కసరత్తు ప్రారంభించారు. రెవెన్యూ శాఖ మంత్రి సూచనలతో రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి కీసర మండలంలో శుభారంభం కానుంది.

*గ్రామాల వారీ షెడ్యూల్ ఇలా:*

మే 5: ధర్మారం, నర్సంపల్లి మే 6: తిమ్మాయిపల్లి, యాద్గార్పల్లి ఈస్ట్, వెస్ట్ మే 7: చీర్యాల్, కీసర మే 8: హరిదాస్పల్లి, కీసర దయారా మే 9: అహ్మద్గూడ్, నాగారం, బోగారం మే 12: కుందనపల్లి, రాంపల్లి మే 13: గోదుమకుంట ప్రతి రోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఈ సదస్సులు కొనసాగనున్నాయని అధికారులు తెలిపారు. రైతులు, భూదారులు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు.

## రాశి సీడ్స్ వారి పత్తి రకం రాశి స్విఫ్ట్ పై రైతు సంవృద్ధి సదస్సు ....

**◆రీజినల్ క్రాప్ మేనేజర్ ఎల్. వి ప్రసాద్**



**మోమిన్ పేట్ ,మేజర్ న్యూస్ (మే 04):**

రాశి సీడ్స్ వారు పత్తి పంట పై రైతు సమృద్ధి సదస్సు ఆదివారం వికారాబాద్ జిల్లా మోమిన్ పెట మండల పరిధిలోని మేక వనంపల్లి లోని జెకె ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ రీజినల్ మేనేజర్ ఎల్. వి ప్రసాద్ ,టెరిటరీ మేనేజర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ....రాశి స్విఫ్ట్ అధిక దిగుబడి వచ్చే రకం అని మరియు పత్తి పంటలను ఆశించే చీడపీడలు మరియు తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే కొత్త రకమైన రాశి అమేజ్ హైబ్రిడ్ ను రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. అలాగే గత సంవత్సరం రాశి స్విఫ్ట్ పండించి అధిక దిగుబడి లు పొందిన రైతులను సన్మానించి ప్రశంశ పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు అంజయ్య ,మల్లేశం ,సంద్ర బాలయ్య ,పులిగారి లక్ష్మయ్య ,ఎం.కృష్ణయ్య,మాట్లాడుతూ... రాశి స్విఫ్ట్ మాకు తొందరగా పంట చేతికొచ్చి రెండవ పంట వేయడానికి అనుకూలంగా ఉందని ఎకరానికి16 నుంచి18 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని మరియు గుడ్డి ప్రతిలేని పంట పొందామని చెప్పారు. ఈ రకం రసం పీల్చే పురుగులను తట్టుకొని పత్తి ఏరడానికి సులువుగా ఉందని మరియు పెట్టుబడి


## భోగారం గ్రామ రైతులకు శుభవార్త

**◆ నేడు..."రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం**

**కీసర,మేజర్ న్యూస్(మే,4):**

భోగారం గ్రామ వార్డు కార్యాలయంలో నేడు "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసే శాస్త్రవేత్తలు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలు, పంటల సంరక్షణ పద్ధతులు, మట్టినిల్వ, ఎరువుల వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. ఈ అవకాశాన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకుని, కార్యక్రమానికి తప్పకుండా హాజరుకావాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారిణి మాధవి లత పేర్కొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పులమహేష్ రెడ్డి....



**దోమ, మేజర్ న్యూస్ (మే 04):**

దోమ మండలపరిధిలో గోన్య నాయక్ తండాలో వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించి పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మాజీ జడ్పీటీసీ నాగి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం , దోమ మండలమాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె.రాజి రెడ్డి, మాజీ సర్పంచ్ కోమటి బాయి,శంకర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత.....




**దోమ, మేజర్ న్యూస్ ( మే 04):**

దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన హరిజన సత్యమ్మకు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో సిఎంఆర్ఎఫ్ నిధి నుండి 28,000 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించి బాధితురాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబర్,రాజయ్య, మాట్లాడుతూ సీఎం సహాయనీధి అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందనీ తెలిపారు.గ్రామంలోని ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని ప్రతి గడపకు అందజేసి ఇచ్చిన మాటను పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నిలబెట్టు కుంటున్నారని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....

**దోమ, మేజర్ న్యూస్ (మే04):**

దోమ మండల కేంద్రనీకి చెందిన బంక మల్లేష్ యాదవ్,కావేరిల వివాహం దోమ తిమ్మాయిపల్లి రోడ్ ఎస్.జి గార్డెన్ లో జరిగింది. ఈ వివాహనీకి పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నాగిరెడ్డి, దోమ మాజీ సర్పంచ్ కె. రాజిరెడ్డి, మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,మండల అధ్యక్షులు ఆంజనేయులు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్,నాయకులు సంతోష్,బండి సాయిలు, శివప్రసాద్, వెంకటేష్ యాదవ్,నవతెలంగాణ విలేకరి శివ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలి

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మే, 04):**



ఎదులాబాద్ లోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల లలిత కళల పాఠశాలలో గత కొన్నిరోజులుగా నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరం - 2025 ని సంస్థ కార్యదర్శి అలగు వర్షిణి ఆదివారం సందర్శించారు. శిబిరం మొదలైన రోజునుండి నేర్చుకున్న విభాగాల నుండి ఫోటో ఎగ్జిబిషన్' ఏర్పాటు చేయగా వాటిని సందర్శించి విద్యార్థులను అభినందించారు-అనంతరం విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ శిబిరాలు విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా భవిష్యత్తులో ఉపాధి పొందడానికి ఉపయోగపడుతాయని అన్నారు. నేర్చుకోవటం కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఆర్థిక కార్యదర్శి కిరణ్మయి, సంయుక్త కార్యదర్శులు సంతోషి, గీత, సక్రునాయక్ శారద, రజిని, భీమయ్య, నిర్మల, విద్యారాణి, ప్రిన్సిపల్స్ వేణుగోపాల్ , రాము, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది

- చల్లంపల్లిలో కాంగ్రెస్ నేత సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జైబాపు, జైభీమ్, సంవిధాన్ కార్యక్రమం
- ముఖ్య అతిధిగా హాజరైన ప్రజలకు రాజ్యాం విలువలను చాటిచెప్పిన ఎమ్మెల్యే కసిరెడ్డి






కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 04): ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడేందుకు ఏఐసిసి నేత రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈమేరకు కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నేత సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జై బాపు, జైభీమ్, సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ రాజ్యాం విశిష్టత, రాజ్యాంగ విలువల పరిరక్షణ ఆవశ్యకతను ప్రజలకు చాటిచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బీదవాడికి శాసనం కింద హక్కులు రావడానికి దోహదం చేసిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. ఆయన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రజలందరిదని ఆయన పేర్కొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారత రాజ్యాంగ పరిరక్షణ, మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతాలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమానత్వ ఆలోచనలను ప్రజల్లో చైతన్యం చేయడానికి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జాతీయ ఉద్యమని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా కేంద్రంలోని బీజేపీ సర్కార్ అప్రజాస్వామిక విధానాలను, రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ఖండిస్తూ అంబేద్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. దేశంలో ఎన్నడూ లేని విధంగా దేశ చరిత్రలో కులగనణ చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి కేంద్రానికి పంపించామని, కేంద్రం వీటిని వెంటనే ఆమోదింప చేయాల్సిన బాధ్యత బీజేపీ నాయకులపై ఉందని కసిరెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వహాయంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు జవహర్‌లాల్ నాయక్, సురేందర్‌రెడ్డిలతో వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మజ్జిగ చలివేంద్రం ప్రారంభం




ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 04): పట్టణంలోని పటేల్‌రోడ్‌లో గల గంజ్‌లో ఆదివారం మన్నె జానకి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల నుండి ప్రతి రోజు ఎంతో మంది గంజ్ ప్రాంతానికి వచ్చిపోతూ ఉంటారని, వేసవి తాకిడి నేపథ్యంలో ఈ చలివేంద్రం వారికి కాస్త ఉపశమనం కలిగిస్తుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూరి భస్వం, జమృద్‌ఖాన్, కొమ్ము కృష్ణ, నర్సింలు, ప్రదీప్, భరత్ లోహటి, వాసు, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు


## మార్కెట్ కమిటీ చైర్మన్ యాట నర్సింహ గీత



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే04)ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకు వస్తున్న రైతులకు నేటి నుంచి మధ్యాహ్నం భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెట్ చైర్పర్సన్ యాట గీతా నర్సిసీహ్మ తెలిపారు. వేసవి నేపథ్యంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు సొంత నిధులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఆదివారం గీతా నరసింహ విలేకరులతో మాట్లాడుతూ.. వేసవి కాలం ముగిసే వరకు ప్రతిరోజు మధ్యాహ్నం మార్కెట్ యార్డు ఆవరణలో రైతులకు ఉచిత భోజన సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు నేటి నుండి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వస్తున్న రైతులు, వారి వెంట వస్తున్న వారికి సౌకర్యంగా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గీతా నరసింహ పేర్కొన్నారు. మార్కెట్లో రైతులకు తాగునీటి వసతి కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్లో రైతులకు మెరుగైన వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు ఆమె పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా రైతుల ధాన్యం తడవకుండా అవసరమైన టా ర్పాలిన్లు అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు. మార్కెట్ యార్డ్ పరిధిలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో దాన్యం కొను గోళ్లను కూడా వేగవంతం చేసినట్లు చెప్పారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో దాన్యాన్ని విక్రయించి అధిక లాభాలు పొందాలని ఆమె కోరారు,రైతులు దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని ఆమె సూచించారు.

# అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు

ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు



మంచాల, మేజర్ న్యూస్ (మే 04) : అర్హులైన వారికే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని.. ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్దిదారుడు ఇండ్లను త్వరిగతిన నిర్మించుకోవాలని మాజీ సర్పంచ్ పెర్క వినోద మూర్తి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో నిర్మాణం చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను మాజీ సర్పంచ్ పెర్క వినోద మూర్తితో కలిసి గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అర్హులైన వారికే మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి ఒక్కరూ తమ ఇండ్లను త్వరిగతిన నిర్మించుకోవాలన్నారు. ఇండ్ల బిల్లులు విడతల వారీగా వస్తాయని.. లబ్దిదారులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు బూరుగు ఐలయ్య యాదవ్, నాయకులు కరుణాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పంతంగి కిష్టయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పంతంగి యాదమ్మ, కొట్టం యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల కార్యదర్శి రాచకొండ సురేష్, గ్రామస్థులు శివ, శ్రీనివాస్, భాను తదితరులు పాల్గొన్నారు.


# జననేతకు జన్మదిన శుభాకాంక్షలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 04): మహేశ్వరం నియోజకవర్గం ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం కృషి చేస్తున్న జననేత, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు యాదవ్ అని జల్ పల్లి మున్సిపాలిటీ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ అన్నారు. అందేలా శ్రీరాములు జన్మదినం సందర్భంగా జల్ పల్లి బిజెపి, బీజేవైఎం నాయకులు అందేలా శ్రీరాములుని వారి కార్యాలయంలో కలిసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబోజి శ్రీనివాస్, మనోజ్ కుమార్, గుర్రం శివ, రాజ్ కుమార్, మనోజ్, బిజెపి, బిజెవైఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుమార్తెకు

## బీసి కమీషన్ మాజీ సభ్యులు ఆచారి ఆశీస్సులు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 04): మాడ్గుల మండలం ఫిరోజ్‌నగర్ (పేట) మాజీ సర్పంచ్ కూకుట్ల వెంకటమ్మ, జంగయ్యకురుమ దంపతుల కుమార్తే మమత వివాహం సైదులుతో ఆదివారం మాల్ సాయి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఓబిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బిజెపి సీనియర్ నేత మట్ట వెంకటేష్‌గౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కడారి జంగయ్యయాదవ్‌లతో పాటు వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులు మమత, సైదులును ఆశీర్వదించి మాజీ సర్పంచ్ దంపతులు కూకుట్ల వెంకటమ్మజంగయ్యకురుమలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఫిరోజ్‌నగర్ గ్రామకమిటి అధ్యక్షులు యాతం వెంకటయ్యయాదవ్, గ్రామనాయకులు బన్నె యాదయ్య, వరికుప్పల రాములు, శివకుమార్, బన్నె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే పరామర్శ



కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 04): కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శంశాబాద్‌లోని లీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, నందిగామ కాంగ్రెస్ మండలాధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, ఏఎమ్‌సి డైరెక్టర్ నర్సింహులతో కలిసి సుదర్శన్‌గౌడ్‌ను పరామర్శించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈసందర్భంగా సుదర్శన్‌గౌడ్ ఆరోగ్యపరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించి సుదర్శన్‌గౌడ్ త్వరగా కోలుకునేలా చూడాలని కోరినట్లు వారు వివరించారు.

## నూతన వధూవరులను ఆశ్వీర్వదించిన ఎమ్మెల్యే సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 04): నూతన వధూవరులను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మేల్యే సబితాఇంద్రారెడ్డి ఆశ్వీరదించారు. ఆదివారం మండలంలోని బైరాగిగూడ గ్రామ బీఆర్ఎస్ నాయకులు పల్స కృష్ణగౌడ్ కుమారుడి వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశ్వీరిందించారు. మ్మేల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, నియోజకవర్గం మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎండి దావూద్, ఎలుక జగదీశ్వర్‌రెడ్డి, నాయకులు ఎండి సర్వర్, శివప్రసాద్ గౌడ్, యాదగిరి గౌడ్ తదితరులు ఉన్నారు.

# నేడు డబిల్ పూర్, శ్రీరంగవరం గ్రామాలకు శాస్త్రవేత్తలు

- వానకాలంలో రైతులకు అవగాహన కార్యక్రమాలు
- నేటి నుంచి జూన్ 16 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ
- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : అర్చన, మేడ్చల్ వ్యవసాయ శాఖ అధికారిణి

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 4) :**
వానకాలం సాగు పనుల కోసం అన్నదాతలకు అవగాహన కల్పించేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరుతో నేటి నుంచి జూన్ 16 వరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారని మేడ్చల్ మండల వ్యవసాయ శాఖ అధికారిని అర్చన తెలిపారు. ప్రతి రోజు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రామాల్లోని రైతు వేదికలు లేదా పంచాయతీ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. రైతులు ప్రత్యక్షంగా శాస్త్రవేత్తలతో ముచ్చటించే అవకాశం ఉంటుంది.

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి : అర్చన, మేడ్చల్ వ్యవసాయ శాఖ అధికారిణి**

"రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం నేడు ఉదయం 8.30 గంటలకు డబిల్ పూర్ గ్రామంలో, 9.30 గంటలకు శ్రీరంగవరం గ్రామంలో నిర్వహిస్తున్నాం. ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్తలు వస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి అర్చన సూచించారు. గ్రామం వద్దే శాస్త్రవేత్తల సలహాలు లభించడం వల్ల పంటలపై రైతులకు అనేక సమస్యలు, సందేహాలు పరిష్కారమవుతాయని తెలిపారు.



## పేదోడి ఫ్రిజ్ కు పెరుగుతున్న
# ఆదరణ




- మట్టి కుండల్లో నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు
- ఆసక్తి చూపుతున్న ప్రజలు
- - మార్కెట్లో మట్టి కుండలకు భలే గిరాకి
- మట్టి కుండ నీరు ఆరోగ్యానికి మేలు : డాక్టర్ రీతు, మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు

*వేసవి పూట పేదోడి ఫ్రిడ్జ్ రంజన్ కు ఆదరణ పెరుగుతుంది. ఫ్రిజ్ లు.. వాటర్ కూలర్ లోని నీటి కన్నా.. మట్టి పాత్రలోని నీరు ఆరోగ్యదాయకం కావడంతో వీటికి డిమాండ్ ఉంటుంది. ఎండలతో పాటే కొనుగోళ్లు పెరుగుతుండగా తయారీదారుల్లో*



*సంతోషం కనిపిస్తుంది*

**మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 4) :**
ఎండాకాలం మొదలైందంటే చాలు..ఏ ఇంటనైన మట్టికుండ ఉండాల్సిందే.. ఇది దశాబ్దం కింద ఆదరణలో ఉన్న మట్టికుండ కాలక్రమేణ ఆధునికరణ మోజుకు మట్టి కుండ ఆదరణ కోల్పోయింది. వీటి స్థానంలో ఫ్రిజ్ లు.. వాటర్ కూలర్లు అందుబాటులోకి వచ్చాయి. మట్టి కుండలు కనుమరుగు కాగా.. వీటి తయారీపై ఆధార పడ్డవారు క్రమంగా ఇతర వృత్తుల వైపు మల్లాల్సివచ్చింది. కానీ కరోనా తర్వాత పరిస్థితుల్లో మార్పు మొదలైంది. ప్రతి ఒక్కరిలో ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెరిగి.. పూర్వ పద్ధతుల ఆచరణపై ఆసక్తి పెరిగింది. ఆధునిక యుగములో కూడా మట్టి కుండలకు క్రేజ్ పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు.. రోజు రోజుకు కుండలకు ఆదరణ పెరుగుతూనే ఉంది. ఫ్రిజ్ నీళ్ల కంటే మట్టి కుండలోని నీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలని పలువురు వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్రచండ బానుడు తన ఉగ్రరూపాన్ని చూపిస్తే.. భగభగ మండే సూర్య తాపానికి ప్రజలు దాహంతో అల్లాడిపోయి నీటి కోసం పరితపిస్తుంటారు. ఈ వేసవిలో మట్టి కుండలోని నీటిని తాగడానికి ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఒకప్పుడు మట్టికుండలతో వంటకాలు చేసుకునేవారు. రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలుగా ఉండేది. మట్టి కుండల్లో వండిన భోజనం తిన్న ఆ నాటితరం ఎలాంటి వ్యాధులు లేకుండా మందులు వేసుకొకుండానే ఆరోగ్యంగా జీవించారు. కాలక్రమే నా మట్టికుండల్లో వంటకాలు కనుమరుగయ్యాయి. అయితే కుండల్లోని నీటికి మాత్రం ఆదరణ తగ్గలేదు. రోజు రోజుకు ఆదరణ పెరుగుతూనే ఉంది. పర్యావరణ నిపుణులు.. వైద్యులు... మట్టి కుండలోని నీటిని తాగడంతో పోషక విలువలు ఆరోగ్యానికి మేలు చేస్తుందని విస్తృత ప్రచారానికి ప్రాముఖ్యత లభిస్తోంది. మట్టి కుండలో నీరు తాగడంతో జీర్ణక్రియ పెరుగుతుంది. ప్లాస్టిక్ బాటిల్లో.. ప్లాస్టిక్ క్యాన్ లలో తాగే నీళ్లలో డిస్పినాల్ వంటి హానికర రసాయనాలు ఉంటాయి. ఇలాంటి నీరు త్రాగడం వల్ల ఆరోగ్యానికి హాని జరుగుతుంది. ప్లాస్టిక్ డబ్బాలలో నీటిని నిలవ చేయడం కన్నా.. మట్టి కుండలో నీరు నిలువ చేయడం ఎంతో మేలు జరుగుతుంది. మట్టి కుండలోని నీరు క్రమేనా తాగడంతో శరీరంలో టెస్టోస్టీరాన్ హార్మోన్ పెరగడానికి అవకాశం ఉంటుంది. మట్టి కుండలోని నీరు సహజ పద్ధతిలో చల్లగా అయ్యి జీవక్రియ మెరుగుకావడానికి దోహదంచేస్తుంది. ముఖ్యంగా పూర్వకాలం నాటి పద్ధతుల్లో ఆహార.. ఆరోగ్య రహస్యాలు దాగి



ఉండడంతో మనుషులు మళ్లీ అటువైపు మళ్లుతున్నారు. కాటన్ దుస్తుల వినియోగం.. రాగి.. ఇత్తడి.. పాత్రల వినియోగం మొదలు పెట్టారు. ఫ్రిజ్.. వాటర్ కూలర్లలో నిలువ చేసిన నీటిని తాగడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని గుర్తించి మళ్లీ మట్టి పాత్రల వైపు మొగ్గు చూపుతున్నారు. తాజాగా వేసవి ప్రవేశించినప్పటి నుంచి మార్కెట్లో మట్టి కుండలను జోరుగా విక్రయిస్తున్నారు. ఐదు లీటర్ల నుంచి..15 లీటర్ల సామర్థం ఉన్న మట్టికుండలు అందుబాటులో ఉంచుతున్నారు. కాలానికి అనుగుణంగా కుండలకు నల్లాలను( కుళాయిలు) బిగించి వస్తుండడంతో కూడా వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. వేసవి మొదలైనప్పటి నుంచి నిత్యం పెద్ద ఎత్తున విక్రయాలు చేస్తున్నారు. పేదోడి

### మట్టి కుండ నీరు ఆరోగ్యానికి మేలు

*: డాక్టర్ రీతు, మేడ్చల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు*



మట్టి కుండలోని నీరు త్రాగడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. గొంతు నొప్పి.. జలుబు చేయ కుండా ఉంటుంది. గొంతు నొప్పితో బాధపడుతున్న వారికి ఈ నీరు తాగడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. నీటిని తాగడంతో జీర్ణక్రియ కూడా పెరగడమే కాకుండా శరీరం వేడి కాకుండా ఉంటుంది. వడదెబ్బ నివారించడానికి కూడా ఈ నీరు ఎంతో దోహదపడుతుంది.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి




గండిపేట్ మేజర్ న్యూస్ (మే 04) రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ను ఆదివారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి. ఎమ్మెల్యే ని రాజేందర్ రెడ్డి కలవడంతో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని ఆప్యాయంగా పలకరించి పాత విషయాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం కార్పొరేషన్ లోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా. ఆయన వెంటనే స్పందించి ప్రజలకు మౌలిక వసతులను కల్పించడంలో వెనుకంచ వేసేది లేదని రాజేందర్ రెడ్డితో కలిసి సమస్యలను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను రాజేందర్ రెడ్డి వర్గీయులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి జె ఎం సి మాజీ కార్పొరేటర్ లు సంతోషి రాజి రెడ్డి , చంద్ర శేఖర్ , 16వ వార్డు ఇంచార్జి షాపురం టింకు రెడ్డి , కాంగ్రెస్ పార్టీఎ బ్లాక్ దప్పు నవీన్ కుమార్ , హైదర్షాకోట్ అధ్యక్షుడు నర్సింగరావు , మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్ , మాజీ వార్డు మెంబర్ రవికాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ , లక్ష్మ రెడ్డి , యాది రెడ్డి , పి. వెంకట్ రెడ్డి ,కుమార్ యాదవ్ , రాజేష్ బాబు , ఎం. వెంకట్ రెడ్డి పరిసర కాలనీల అధ్యక్షులు, కాలనీ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరంగా సీఎంఆర్ఎఫ్ : ఏఎంసి డైరక్టర్ భాస్కర్ గౌడ్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 04): రాష్ట్రంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరంగా మారిందని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ చెదురువెల్లి భాస్కర్‌గౌడ్ అన్నారు. ఆదివారం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామానికి చెందిన బండ వెంకటమ్మకు మంజూరైన రు.33 వేల విలువైన సీఎంఆర్ఎస్ చెక్కును లబ్దిదారురాలి కుమారుడు శివతేజకు ఆయన అందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన పేదలకు ఆర్ధిక బారం పడ కుండా సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సీఎంఆర్ఎఫ్ పథకం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నిడదవెల్లి గ్రామ కాంగ్రెస పార్టీ అద్యక్షుడు కొత్త శ్రీశైలం, ఉపాద్యాక్షుడు ఖాజాపాషా, నాయకులు దిద్దెల జంగయ్య, దిద్దెల ముత్యాలు, బడక మల్లయ్య, రాజేందర్, రామకృష్ణ, బద్దు నాయక్, కోడూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 5నుంచి జూన్ 13వరకు రైతు అవగాహన సదస్సు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 4)ః రైతులకు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో వస్తున్న నూతన సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించేందుకు మే 5నుండి జూన్ 13వరకు ప్రొ.జయశంకర్ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పించ నున్నట్లు మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వానాకాలం ప్రారంభంలోనే రైతులకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు, యూరియా వాడకం, తగ్గించడం, అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలు, విత్తనాలను విత్తేముందు చికిత్స చేయడం, సాగునీటి సద్వినియోగం, భూగర్భ జలాల పరిరక్షణ, చెట్ల పెంపకం, పర్యావరణ పరిరక్షణ, జీవసారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని పునరుద్ధరించడం, అన్ని వ్యవసాయ ఇన్‌పుట్ల కొనుగోళ్లకు చెల్లించిన రశీదులను భద్రపర్చుకోవడం, పోషకాల శోషణను మెరుగుపర్చేందుకు జీవ ఎరువుల వినియోగం, పంట అవశేషాలను యాంత్రీకరణ ద్వారా నిర్వహించడంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమాలకు వ్యవసాయ పరిశోధన ప్రధాన శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు హాజరవుతారని తెలిపారు.

ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు....

మండలంలోని ఆయా గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి అవగాహన కార్యక్రమాలు ఉంటాయని, మే6న చన్‌వెల్లి, 8న గొల్లపల్లి, కుమ్మెర, 16న ఈర్లపల్లి, రావులపల్లి ఖుర్దు, 23న ఆలూర్, 26న అల్లవాడ, 27న గుండాల, 30న కౌకుంట్ల, జూన్ 3న కందవాడ, 4న ముడిమ్యాల, 6న ఇబ్రహీంపల్లి, ఖానాపూర్, 9న ఊరెళ్ల, 10న దేవునిఎర్రవల్లి, 16న పామెన, చేవెళ్ల గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఉంటాయని మండల వ్యవసాయాధికారి తెలిపారు.

## ఎస్‌బి పల్లిలో బీరప్ప జాతరకు పోటెత్తిన భక్తజనం





కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 04): కొత్తూర్ మండలం ఎస్‌బిపల్లి గ్రామంలో కొనసాగుతున్న బీరప్ప స్వామి జాతరకు భక్తజనం పోటెత్తింది. జిల్లా నలుమూలల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తుల సందడితో గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నది. ఈసందర్బంగా భక్తులు, నాయకులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల నేపధ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. బీరప్ప స్వామి నామస్మరణతో ఎస్‌బిపల్లి పరిసరాలు మారుమోగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా సోమవారం బలి కార్యక్రమం ఉంటుందని ఆలయ ధర్మకర్త ఎమ్మె సత్యనారాయణకురుమ తెలిపారు.


## కాంగ్రెస్ నేత కొండల్‌రెడ్డికి అభ్యుధయభారత్ ఫౌండేషన్ చైర్మన్ పరామర్శ



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 04): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి తండ్రి సూధిని నర్సింహ్మారెడ్డి ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు ఆదివారం మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యాగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసున విష్ణునేత, ఎన్ఎస్‌యుఐ నేత మారెపల్లి శివగౌడ్, ఆర్కపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పుల యాదయ్య తదితరులతో కలిసి అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి దివంగత నర్సింహ్మారెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కొండల్‌రెడ్డి కుటుంబీకులను పరామర్శించారు. నివాళులర్పించినవారిలో ఎస్.పి.ఆర్ వెంట స్థానిక నాయకులు, గ్రామస్థులు ఉన్నారు.

## పేదింటి మైనార్టీ ఆడబిడ్డ వివాహానికి రూ. 21వేల ఆర్థిక సహాయం

★జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థికతోడ్పాటునిచ్చిన ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 04): కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామానికి చెందిన పేదింటి మైనార్టీ కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆఆధ్వర్యంలో ఆదివారం 21వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ అందజేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌తో కలిసి మక్తమాధారం గ్రామానికి చెందిన ఎం.డి కైమ్ జెల్‌బి దంపతుల కూతురు రిజ్వానా బేగం వివాహానికి హాజరై ఆర్థిక తోడ్పాటుగా 21వేల రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్, మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్ మాట్లాడుతూ పేదింటి ఆడపిల్ల వివాహానికి మేనమామగా తానున్నానని భరోసా కల్పించారు. మండల వ్యాప్తంగా ఏ పేదింట్లో వివాహం జరిగినా తన ట్రస్టు ద్వారా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, ఉప సర్పంచ్ గణేష్, నాయకులు సత్యనారాయణగౌడ్, జాహంగిర్ , బిక్షపతి, చందు, చెన్నయ్య పాల్గొన్నారు

## ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవాలు




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 04):ప్రపంచ పత్రిక స్వేచ్ఛ దినోత్సవం పురస్కరించుకొని టి పి యు ఎస్ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ భీమ్లా నాయక్ ఆధ్వర్యంలో బాలాపూర్ మండలంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా రిపోర్టర్లకు శాలువాలతో సత్కరించి మెమెంటోళ్ళతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి పి యు ఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి అందజేయడంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్స్ మీడియా రిపోర్టర్లు ఎంతో పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రిపోర్టర్ అనే వ్యక్తి లేకపోతే ప్రజల సమస్యలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఎవరికీ తెలియని వారిని పత్రిక స్వేచ్ఛ దినోత్సవం రోజున సన్మానించుకోవటం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ కమిటీ సభ్యులు మీర్ పేట్ ఎస్సార్ డీజీ స్కూల్ కరస్పాండెంట్ ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అందేలా శ్రీరాములు జన్మదిన వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 04):బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం బిజెపి ఇన్చార్జి అందేలా శ్రీరాములు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అందేలా శ్రీరాములు యాదవ్ జన్మదినం సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ బిజెపి కార్యకర్త షేర్ సింగ్ యోగి అందేలా శ్రీరాములుని మర్యాదపూర్వకంగా కలిసి, గజమాలవేసి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శ్రీరామ కాలనీలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్, వేణుగోపాల్, అనిల్, గోవింద్, సంజు, రామ అవతార్ యోగి, వెంకట్, గోపి, చారి, శివ తదితరులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి పీహెచ్సీలో రూట్ కెనాల్ చికిత్స

## ◆ ప్రభుత్వ రంగంలో ప్రాథమిక స్థాయిలో తొలి విజయవంతమైన చికిత్స
## ◆ డిఎం హెచ్వో డా.సీ.ఉమా గౌరీ



రూట్ కెనాల్ చికిత్స అందిస్తున్న వైద్యులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 4):** మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పిఎచ్సీ) నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక దంత విభాగంలో ఆదివారం ఓ మైలురాయి లిఖించబడింది. డెంటల్ సర్జన్ డా. పి. వినోద్ పై భాగంలోని మొదటి మోలార్ దంతానికి విజయవంతంగా రూట్ కెనాల్ చికిత్స నిర్వహించారు. ఇది ప్రభుత్వ రంగంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగిన మొదటి రూట్ కెనాల్ చికిత్సగా గుర్తింపు పొందింది.

ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డా. సి. ఉమా గౌరీ మాట్లాడుతూ, "ప్రాథమిక స్థాయిలోనే ఇటువంటి ఆధునిక దంత చికిత్సలు అందుబాటులోకి రావడం గర్వకారణం. మల్కాజిగిరి పిఎచ్సీలో ప్రజలకు ఈ సేవలు పూర్తిగా ఉచితంగా అందిస్తున్నాం" అని తెలిపారు. ప్రస్తుతం మల్కాజిగిరి పిఎచ్సీలో నోటి పరీక్షలు, నివారణ సేవలుగా పిట్ అండ్ ఫిషర్ సీలెంట్స్, ఫ్లోరైడ్ అప్లికేషన్, పూత తొలగింపు, ఫిల్లింగ్స్, తాత్కాలిక పూరణలు, రూట్ కెనాల్ చికిత్స, క్రౌన్ల అమరిక, దెంచర్ల అమరిక, పిల్లల దంత సంరక్షణ సేవలు అందుతున్నాయి. అంతేకాక, జింజివైటిస్, పీరియోడోంటైటిస్కు చికిత్సలు, అత్యవసర దంత చికిత్సలు, గాయాలపై శస్త్రచికిత్సలు వంటి సేవలూ లభ్యమవుతున్నాయి.



కార్పొరేట్ స్థాయిలో అందే సేవలను ప్రభుత్వ పిఎచ్సీలోనే ఉచితంగా పొందే అవకాశాన్ని ప్రజలు ఉపయోగించు కోవా లని డా. ఉమా గౌరీ సూచించారు.

# హాల్‌టికెట్‌లో మూర్తి కళాశాల, గూగుల్‌లో గురుకులం

## ◆ మేడ్చల్ అంకిరెడ్డిపల్లిలో నీట్ పరీక్షకు వెళ్లిన విద్యార్థులకు గందరగోళం




**కీసర, మేజర్ న్యూస్, (మే 4)** జాతీయస్థాయిలో జరిగే నీట్ పరీక్షల్లో ఈసారి మేడ్చల్ జిల్లా విద్యార్థులు కేంద్రాల గందరగోళంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఆదివారం కీసర మండలం, అంకిరెడ్డి పల్లి గ్రామంలోని జ్యోతి రావు పులే బాలికల గురుకుల పాఠశాలను పరీక్ష కేంద్రంగా నిర్దేశించారు. అయితే, హాల్ టికెట్లపై పాత పేరు 'మూర్తి ఇంజినీరింగ్ కళాశాల'గా ముద్రించడంతో విద్యార్థులు తికమకపడ్డారు.ఈ పాఠశాల గతంలో మూర్తి ఇంజినీరింగ్ కళాశాలగా ఉండేది. ప్రస్తుతం అదే భవనాన్ని గత ప్రభుత్వం అద్దెకు తీసుకుని జ్యోతి రావు పూలే బాలికల గురుకులంగా ఉపయోగిస్తున్నారు. గూగుల్ మ్యాప్స్‌లో 'గురుకుల పాఠశాల'గా మాత్రమే కనిపించడంతో అసలైన కేంద్రం గుర్తించడంలో అభ్యర్థులు తలపట్టుకున్నారు.హాల్ టికెట్‌పై స్పష్టమైన రూట్ మ్యాప్ లేకపోవడంతో అనేక మంది విద్యార్థులు సరైన దారిలో పరీక్ష కేంద్రానికి చేరేలోపే సమయం వృథా అయింది. కొంతమంది ఆలస్యంగా రావడంతో ఆందోళనకు లోనయ్యారు. పరీక్ష కేంద్రానికి చేరిన తల్లిదండ్రులు నిర్వాహకులను నిలదీశారు. కానీ వారిలో ఓ అధికారి వేణు ఏమాత్రం సమాధానం ఇవ్వకుండా అక్కడినుంచి వెళ్లిపోయినట్టు ఆరోపించారు.

*ప్రభుత్వం స్పందించాలన్న డిమాండ్:*


ఇలాంటి అవ్యవస్థలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయంటూ పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలంటూ కోరుతున్నారు.

# పెండ్లికి పుస్తె మెట్టెలు అందించిన డాక్టర్ సంపత్ కుమార్.....

**తాండూరు,మేజర్ న్యూస్ (మే 04) :**

## ◆ సేవ భావాన్ని మరోసారి చాటుకున్న డాక్టర్ సంపత్
## ◆ డాక్టర్ కు ప్రశంసల వెల్లువ

తాండూరు పట్టణానికి చెందిన ప్రముఖ డాక్టర్, మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఐన డాక్టర్ సంపత్ కుమార్ సేవ భావాన్ని మరో సరి చాటుకున్నారు.సేవ కార్యక్రమాలు,ఆర్థిక సహాయం చేయడంలో ముందుండే డాక్టర్ సంపత్ కుమార్ ఒక్క పెండ్లి శుభ కార్యక్రమానికి సంబంధించి వారు అడిగిన వెంటనే సహాయం చేశారు.తాండూరు మండలం అల్లాపూర్ గ్రామానికి చెందిన వడ్డే అంజిలప్ప మనుమరాలు అఖిల వివాహానికి సహాయం చేయాలని కోరగా వెంటనే ఆదివారం నాడు వారి కుటుంబ సభ్యులకు పుస్తె మెట్టెలు అందజేశారు.డాక్టర్ సంపత్ కుమార్ శుభ కార్యక్రమాలకు ఇలాంటి సేవ కార్యక్రమాలు తరచుగా చేస్తున్నారు. ఎవరు అడిగిన కాదనకుండా ముందుకు వచ్చి అండగా నిలుస్తున్నారు.దింతో పలువురు డాక్టర్ సంపత్ కుమార్ ను అభినందిస్తున్నారు.



# స్నేహమంటే ఇదేరా!

◆ వైభవంగా 2009-2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**కీసర,మేజర్ న్యూస్,(మే 04):** ఏరా ఎలా ఉన్నావ్...మొత్తం కనిపిస్తలేవ్ గా...ఏం చేస్తావ్ రా మేరు కలుస్తనేలేరు...ఎంత మంది పిల్లలురో అంటూ ఆత్మీయంగా, అభిమాన పలకరింపులతో చిర్యాల్ ప్రభుత్వ పాఠశాల 2009–2010 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. ఆదివారం చీర్యాల గ్రామం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల్లో 2009 – 2010 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం 15 సంవత్సరాల వసంతోత్సవం జరిగింది. కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా నాటి ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు రాంరెడ్డి, శ్రీనివాస్, విజయకుమార్, రవీందర్ , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నగా విద్యార్థుల నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటు ఆనందలతో సందడి చేస్తూ సాయంత్రం వరకు గడిపారు. ఏదైనా స్నేహం ఉంటే జీవితం సాఫీగా ఉంటుంది రా మామ అని ఆలింగనం చేసుకున్నారు.

# నేడే తాండూరు లో చెక్ ల పంపిణీ...

## ◆ హాజరు కానున్న ఎమ్మెల్యే బుయ్యని



**తాండూరు, మేజర్ న్యూస్(మే04):** తాండూరు పట్టణ సమీపంలోని హైదరాబాద్ రోడ్ మార్గంలో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు సోమవారం నాడు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,పథకాలకు సంబందించిన చెక్ లను లబ్ధిదారులకు ఇవ్వనున్నారు. తాండూరు టౌన్ తో పాటు తాండూరు మండలంకు సంబందించిన 145మందికి ఈ చెక్ లు పంపిణీ చేయనున్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేతుల మీదిగా ఈ చెక్కుల పంపిణీ జరుగుతుందని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు పేర్కొన్నారు. చెక్ ల పంపిణీ తర్వాత ఎమ్మెల్యే వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు,తదితరులు హాజరు కావాలి అని వారు పేర్కొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా....



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 04):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశపు హాలు లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నేటి నుండి జరిగే రెవెన్యూ సదస్సు కార్యక్రమాలు ఉండడంతో నేడు జరగాల్సిన ప్రజావాణిని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, కలెక్టరేట్ కార్యాలయానికి ప్రజలు ఎవ్వరు కూడా రాకూడదని ఆయన కోరారు.

# నీట్ పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ తనిఖీ

## ◆పరీక్ష నిర్వహణ తీరును పరిశీలన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే, 4):**

మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలోని జేఎన్‌టీయూ జిల్లా పరిషత్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతం పరిశీలించారు.పరీక్షా ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నారో లేదో తెలుసుకునేందుకు కలెక్టర్ ప్రత్యక్షంగా కేంద్రాన్ని సందర్శించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ప్రిన్సిపల్ గదిలో నుంచే ప్రత్యక్షంగా గమనించారు. ఎలాంటి అంతరాయాలు తలెత్తకూడదన్న దృష్టితో అధ్యక్షులు, పరీక్షాధికారులతో మాట్లాడి అవసరమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్ష సమయంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకూడదని, ఏవైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా వెంటనే అధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. శాంతియుత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

# మా లే ఔట్ కు దారి చూపించండి

◆లే ఔట్ కు వెళ్లాల్సిన 30 ఫీట్ల రోడ్డు మాయం

◆మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం

◆మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్లాట్ల యజమానుల డిమాండ్

**శంకర్ పల్లి, మేజర్ న్యూస్ (మే 4):**

మా లే అవుట్ కు దారి చూపించండి అని శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని సింగపురం వార్డులో గతంలో ఏర్పాటు చేసిన సర్వే నెంబర్ 51,గల లే ఔట్ లో నీ ఫ్లాట్ల యజమానులు మొరపెట్టుకుంటున్నారు. ఆదివారం రోజున సూర్య ప్రతినిధితో ప్లాట్ల యజమానులు మాట్లాడుతూ.... 1992 సంవత్సరంలో సర్వే నెంబర్ 51 లో 3.8 ఎకరాలలో ఓడిఎఫ్ ఎంప్లాయిస్ అందరూ కలిసి అప్పటి గ్రామపంచాయతీలో లేఅవుట్ నిర్మించారు. మొత్తం లేఔట్ లో 58 ప్లాట్లకు అప్పటి గ్రామపంచాయతీ అనుమతి జారీ చేసింది. సర్వేనెంబర్ 51 లో గల లే అవుట్ కు సంగారెడ్డి మెయిన్ రోడ్డు నుంచి సర్వేనెంబర్ 52 లో నీ లేఅవుట్ నుండి 30 ఫీట్ల రోడ్డు దారి ఉంది. దీనికి అప్పటి గ్రామ పంచాయతీ అనుమతులు కూడా జారి చేసింది. సర్వేనెంబర్ 51 లేఔట్ లో ఫ్లాట్లు తీసుకున్న యజమానులు ఇండ్లు నిర్మించుకుందామంటే, సర్వేనెంబర్ 52 నుంచి 51 కి అనుసంధానమైన 30 ఫీట్ల రోడ్డు మాయమైపోయేసరికి ప్లాట్ల యజమానులు ఇల్లు ఎలా నిర్మించుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు గతంలో లేఅవుట్లో చూపించిన విధంగా 30 ఫీట్ల రోడ్డు ఎక్కడ పోయిందని లబోదిబోమంటున్నారు. ఈ విషయంపై 2022 సంవత్సరంలో మున్సిపల్ కమిషనర్ మరియు చైర్పర్సన్ ను కలిసి వినతి పత్రం ఇచ్చిన తమ గోడు ఎవరు పట్టించుకోవడంలేదని ఆందోళన చెందుతున్నారు. గతంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని ఈ విషయంపై ప్రశ్నించగా మా దగ్గర సర్వే చేయడానికి వీలులేదని, మీరే సర్వే చేసుకోవాలని చెప్పారని తెలిపారు. తాము సర్వే చేసిన కాపీని మున్సిపల్ అధికారులకు ఇవ్వగా, ఇప్పటివరకు వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో తమ లేఅవుట్లకి ఉన్న 30 ఫీట్ల రోడ్డు అన్యక్రాంతమైన తమకు ఎవరు దారి చూపిస్తారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము అందరం ఎంప్లాయిస్ గా ఉండి ఎంతో కష్టపడి ప్లాట్లు కొనుక్కుంటే, కొందరు వ్యక్తులు తమ లేఅవుట్ లోని రోడ్డును మాయం చేస్తే అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని వారు ప్రశ్నిస్తున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు తమకు న్యాయం చేయకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తామని తెలిపారు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు స్పందించకపోతే జిల్లా కలెక్టర్ ను, హైడ్రా కమిషనర్ ను కలిసి తమ గోడును వెల్లడిస్తామని ఆవేదన తెలిపారు.



# గొట్టిముక్ల లో రూ.5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## ◆బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి



**వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 04):**

గ్రామాల అభివృద్ధి కోసం బిజెపి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున్న నిధులు విడుదల చేస్తుందని బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ మండల పరిధిలోని గొట్టిముక్ల గ్రామంలో రూ.5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులను స్థానిక బూత్ కమిటీ అధ్యక్షులు సుద్దగళ్ల లింగమయ్య,మైస నరేష్ లతో కలిసి బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు సదానంద రెడ్డి ప్రారంభించారు. గ్రామంలోని ఈదమ్మ దేవాలయం నుంచి ఊరడమ్మ దేవాలయం వరకు సీసీ రోడ్డు పనులు చేయనున్నారు. ఈ సందర్భంగా సదానంద రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులను ఇచ్చి అభివృద్ధికి పాటుపడుతుందన్నారు.ప్రతి గ్రామంలో ప్రారంభమైన సిసి రోడ్లు కేంద్రానివే అని చెప్పారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం ద్వారా మాత్రమే నిధులు వస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు.ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కృషితో మరిన్ని నిధులు తెచ్చి గొట్టిముక్కల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దిశ కమిటీ మెంబర్, బిజెపి అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, రాష్ట్ర దళిత మోర్చా కార్యదర్శి నవీన్ కుమార్, బిజెపి వికారాబాద్ మండల అధ్యక్షులు శివరాజ్ గౌడ్, గొట్టిముక్కల మాజీ ఎంపీటీసీ గోపాల్, గ్రామ యువకులు ప్రజలు పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి విమర్శించడం తగదు...



## రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( మే 04) :**



భారత రాజ్యాంగం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయ ఆవరణ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు .ఈ కార్యక్రమానికి మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ .....ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారన్నారు.బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను బిజెపి పార్టీ విమర్శించడం తగదన్నారు. రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్ తనయుడు కొత్తకుర్మ యశ్వంత్ వివాహ వేడుక సందర్భంగా మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య, టిపిసిసి సెక్రెటరీ కొత్త కుర్మ శివకుమార్, రాష్ట్ర సేవాదళ్ నాయకులు మంకాల దాస్, నాయకులు మాజీ ఎంపీపీ గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కోశికె ఐలయ్య, మర్రి మహేందర్ రెడ్డి, సామ బీం రెడ్డి, మేతరి దర్శన్, కాకుమాను సునీల్, గుండా ధనరాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు కొత్తకుర్మ యశ్వంత్, గుడ్ల అర్జున్, మహిళ నాయకురాలు శ్యామల పాల్గొన్నారు.

# జన హృదయ నేత శ్రీరాములుకు జన్మదిన శుభాకాంక్షలు

★ మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 04): భరతమాత ముద్దుబిడ్డ, మహేశ్వరం నియోజకవర్గం నాధర్ గుల్ వాస్తవ్యులు, అలుపెరుగని నాయకులు, అందరికి ఆత్మీయులు , నమ్మిన సిద్ధాంతం కోసం ప్రజా సేవకై మహేశ్వరం నియోజకవర్గం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మన ఆత్మీయ జననేత అందెల శ్రీరాములు జన్మదిన శుభాకాంక్షలు అని పలువురు తెలిపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి ఆధ్వర్యంలో ఘనంగా వారి ఆఫీస్ కెళ్ళి వారిని అయోధ్య రాముని సాల్వతో సత్కరించి గజమాలతో ఘనంగా సన్మానించి రైతుబిడ్డగా నాగలి ప్రతిమని గిఫ్ట్ గా సమర్పించిన మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి. తదనంతరం వారి పేరు మీద అక్షర పద విన్యాసం చేయించామని పేర్కొన్నారు. అంచెలంచేలుగాఎదగాలిదేనికైనసిద్దాంతంపరంగా లక్ష్యం ప్రజాసేవముఖ్యంగా శ్రీకారం మహేశ్వరనియోజకవర్గం బిడ్డగా రామారాజ్యం పాలన ముందుతరాల నాయకుడని కొనియాడారు. హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మీర్ పేట్ మాజీ కార్పోరేటర్లు తెలిపారు. అదేవిధంగా అందెల రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్ ఏ. భీమరాజు, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, భూత అధ్యక్షులు రుద్ర వెంకటేష్, కోట్ల గోపాల్, శ్రీ రామోజీ భాస్కర్ చారి, సంపట్ల అనిల్,పోలే రాజు, యాదగిరి , రేణుక, మాధురి,విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, రంగారెడ్డి జిల్లా శతజయంతి ఉత్సవాల కన్వీనర్ ఆందోజు దయానంద్ చారి, ఆరాధన కమిటీ బడంగ్ పేట్, మీర్ పేట్ అధ్యక్షులు కలకొండ శ్రీనివాస్ చారి, ఫిరంగి స్వర్ణ చారి, విద్యావతి, ఒల్లోజు బ్రహ్మచారి, వేణు చారి,మనమాయ సంఘం మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షుడు ప్రభాకర్ చారి, బిజెపి నాయకులు జన హృదయ నేతకు సర్వ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్-17 కుస్తీ ఛాంపియన్‌షిప్ పోటీలు ఘనంగా ముగిసాయి



గండిపేట్ మేజర్ న్యూస్ ( మే 04)తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్‌సాగర్ శ్రీ సాయి రెజ్లింగ్ అకాడమిలో కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఫ్రీస్టైల్, గ్రీకో-రోమన్ మరియు మహిళల కుస్తీ అనే మూడు విభాగాల్లో మొత్తం 120 మంది యువ కుస్తీ క్రీడాకారులు పాల్గొన్నారు. తెలంగాణలో కుస్తీ పట్ల యువతలో ఉత్సాహం కనిపిస్తుందని రెజ్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ తేలు కుంట సంజయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఈ పోటీలలో క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు . ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ ఛైర్మన్ శివ సేనా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారని ఉన్నారు. రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అహ్మద్ బిన్ హంజా క్రీడాకారులను అభినందించినట్లు తెలిపారు. అథ్లెట్లు ప్రదర్శించిన అంకితభావం ప్రతిభ మరియు క్రమశిక్షణను ఆయన కొనియాడారు. తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ( టి జి ఏ డబ్ల్యు ఏ) క్రీడాకారులందరికీ ప్రయాణ ఖర్చులను భరించడమే కాకుండా ఆర్థిక ఇబ్బందులను తగ్గించి. రాష్ట్రం నలుమూలల నుండి ఎక్కువ మంది పాల్గొనేలా చొరవ తీసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కుస్తీ పోటీలను ప్రోత్సహించడానికి అసోసియేషన్ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలి : ఎంఈఓ పాండు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 04 ) : ఒకటవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఆమనగల్ మండల కేంద్రంలో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి పాండు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ శిబిరంలో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 05-05-2025 నుండి 19-05-2025 వరకు ఉదయం 8గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందనీ వివరించారు. కావున ఆమనగల్లు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. శిక్షణ కార్యక్రమంలో కరాటే, యోగా, ఆటలు పాటలు డ్రాయింగ్ క్రాఫ్ట్స్, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని శిక్షణ సమయంలో విద్యార్థులకు అల్పాహారం వసతి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కావున మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాధికారి పాండు తెలిపారు.

# ఘనంగా యవనాయకుడి జన్మదిపనప వేడుకలు

## ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్ పంపిణీ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 04) : బీఆర్‌ఎస్ యువనాయకుడు ఎల్గనమోని మురళీకృష్ణ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆదివారం పట్టణంలో బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఇందులో బాగంగానే మాజీ కౌన్సిలర్ బచ్చలి నరసింహ ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ, ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే మనస్తత్వం ఉన్న యువనాయకుడు మురళీకృష్ణ యాదవ్ భవిష్యత్‌లో ఉన్నత శిఖ రాలను అదిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు యుగందర్, నాయకులు పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చిన్న యాదగిరి, నందిగామ శ్రీనివాస్, కొండ మల్లేష్, సుశాంత్, పిట్టల మల్లేష్, పిల్లి సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకుడు స్వర్గీయ శ్రీ బీ .బీ.ప్రభు సార్ 17వ వర్ధంతి వేడుకలు




బాలాపూర్ మేజర్ న్యూస్(మే 04): లార్డ్స్ పాఠశాలల వ్యవస్థాపకులు 17వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. లార్డ్స్ పాఠశాల ప్రాంగణంతో నిర్వాహకుల బీ.బీ .ప్రభు సార్ 2009 మే నాలుగవ తారీఖున ప్రమాదవశాత్తు మరణించడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన వర్ధంతి సందర్భంగా చేసిన కార్యక్రమంలో లార్డ్స్ పాఠశాలల ఛైర్మన్ సిద్దాల బీరప్ప ప్రభు సార్ చిత్రపటానికి పూలమాలవేసి తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సిద్ధల బీరప్ప మాట్లాడుతూ... ప్రభు సార్ ఉన్నతమైన ఆలోచనలను,సహృదయతను కొనియాడారు. విద్య పట్లప్రభు సార్ కి గలభావాలను,ముందుచూపును గుర్తు చేశారు. ప్రభు సార్ ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని తన భాదను తెలియజేశారు. వైస్ ఛైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభు సార్ తో తనకున్న అనుబంధాన్ని,అనుభవాన్ని గురు శిష్యుల భావాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభు సార్ తనయుడు, లార్డ్స్ అడ్మిన్ ఇంచార్జ్ మణిశరణ్, డైరెక్టర్ సిద్దాల శ్రీలత,డీన్ సతీష్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రామిడి సంతోష్, భానూరు శ్రీనివాస్ రెడ్డి ,ఇన్చార్జ్ రేఖ సాగర్, ఉపాధ్యాయ బృందంపాల్గొని ప్రభు సార్ కి నివాళులు అర్పించారు.

# పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన కేఎల్ఆర్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 04): కందుకూరు మండలం నేదునూరు గేట్ వద్ద పెట్రోల్ బంక్‌ను ఆదివారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. వినియోగ దారులకు మంచి సేవలు అందించి, నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణ నాయక్, నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి,ఎండి అప్జల్ బేగ్, బొక్క భూపాల్‌రెడ్డి,సులేమాన్, సౌడపు వెంకటేష్ గౌడ్, యుగేందర్ గౌడ్, సరికొండ జగన్, రాకేష్ గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పొద్దంత ఉక్కపోత సాయంత్రం వడగండ్ల వాన

★వడగండ్ల వానతో పంటలు నష్టపోతున్న రైతన్నలు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 04): విచిత్రమైన వాతావరణం ఏర్పడింది. ఎండకాలంలో వర్షాలు కురవడమే కాదు విచిత్రంగా పొద్దంత ఉక్కపోతతో ఎండ వేడికి ప్రజలు అల్లాడి పోతున్నారు. సాయంత్రం కాగానే భారీ వడగండ్లతో గాలి వాన కురుస్తుంది. అకాల వర్షాలతో చేతికి వచ్చిన వరిపంట, కూరగాయాలు, మామిడి పండ్ల తోటలు తీవ్రంగా నష్ట పోతున్నారు. ఆదివారం సాయత్రం మండలంలోని పలు గ్రామాలలో పెద్దపెద్ద వడగండ్లు పడ్డాయి.

# దేవునిఎర్రవల్లిలో ఘనంగా మల్లన్న, బీరప్ప బోనాలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 4) ః చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని దేవునిఎర్రవల్లి వార్డులో మల్లన్న, బీరప్ప బోనాలు ఆదివారం ఘనంగా జరిగాయి. గ్రామంలో ఉదయం నుంచి పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలను తయారు చేసి పోతురాజుల విన్యాసాలు డప్పుల దరువులతో ఊరేగింపు చేపట్టి మల్లన్న, బీరప్ప స్వాములకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈబోనాల ఉత్సవాలకు బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిల్లెంకల్లెం కొట్టి కళాకారులతో పాటు పలువురిని ఉత్తేజపరిచారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.